TIMES OF VARTHA (06-06-24)f_times of varha main (13-2).qxd 6/6/2024 6:38 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 06 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 323 | పేజీలు 06 | వెల : 6/-


## దేశ రాజకీయాలలో 'చంద్రోదయ థర్డ్ ఫ్రంట్'

# రాజకీయాలు తెరపైకి రానున్నాయా?

- భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్, నవీన్ పట్నాయక్ లు గేమ్ చేంజర్లుగా మారుతారా?
- చంద్రబాబు నాయుడు పట్ల గతంలో మోడీ చేసిన ఘోర అవమానాలను చంద్రబాబు నాయుడు మన్నిస్తారా?
- 1996లో బిజెపి ప్రభుత్వం 13 రోజులలో పడిపోయిన అనుభవం మరో మారు చవిచూడనున్నదా?



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజ భాయి

2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కూటమి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, ప్రతిపక్ష ఇండియా కూటములకు దేశ ప్రజలు మూడున్నర దశాబ్దాల అనంతరం భిన్నమైన తీర్పునిచ్చి నిరంకుశ ఏకపక్ష నిర్ణయాల ప్రభుత్వం నుండి ఫెడరల్ ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికినారు. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా పత్రాన్ని దేశ అధ్యక్షురాలు సమర్పించడంతో ఆయన రాజీనామా పత్రాన్ని ఆమోదించింది. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వం నుండి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటు కోసం చేస్తున్న ప్రయత్నాలలో మెజార్టీ లేక సతమతమవుతున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మద్దతు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లు నిర్ణయాత్మక శక్తిగా మారారు. రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు పలుకుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, నవీన్ పార్టీ నాయకులతో పాటు మరికొన్ని రాజకీయ పక్షాలు గత పది సంవత్సరాలుగా

మిగతా 6లో..

## ఇచ్చిన మాట ప్రకారం

# నా పేరు మార్చుకుంటా



**అమరావతి :** కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం తాను చేసిన సవాల్‌కు కట్టుబడి ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. నా పేరును పద్మనాభరెడ్డిగా మార్చాలని గెజిట్‌కు దరఖాస్తు చేసుకుంటానని వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పిఠాపురంలో ఎలా గెలుస్తాడో తాను చూస్తానని, ఒకవేళ పవన్ గెలిస్తే తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని ఆయనసవాల్ చేశారు. ఏపీ ఎన్నికల ఫలితాల్లో కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. పిఠాపురంలో పవన్‌కల్యాణ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో సామాజిక మాధ్యమాల్లో ముద్రగడ సవాల్‌ను గుర్తు చేస్తూ ట్రోలింగ్ జరిగింది. పలు పత్రికల్లోనూ వార్తను ప్రచురించడంతో స్పందించిన ముద్రగడ బుధవారం కాకినాడ జిల్లా కిరంపూడిలో మాట్లాడారు. పిఠాపురంలో పవన్‌ను ఓడించి పంపుతానని సవాల్ చేశా. ఓడించకపోతే నా పేరు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని చెప్పా. కాని పవన్‌కల్యాణ్ గెలుపొందారు. ఇక నా పేరు పద్మనాభరెడ్డిగా మార్చాలని గెజిట్ దరఖాస్తు పెట్టుకుంటానని పేర్కొన్నారు .

## పార్టీ చరిత్రలో తొలిసారి...

# మామ అల్లుళ్ళకు ఝలక్...

బిజేపీ ఎంపి రఘునందన్

ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నా.. పార్టీ చరిత్రలో తొలిసారి

రెండు పార్టీలకు షాక్





2లో..

# 9న మోడీ ప్రమాణ స్వీకారం



మూడోసారి అధికార పగ్గాలు.. 17వ లోక్‌సభ రద్దుకు కేంద్ర మంత్రివర్గం సిఫారసు

రాజీనామా లేఖను రాష్ట్రపతికి అందజేసిన ప్రధాని మోడీ

6లో..

# మళ్లీ గెలిచిన సిట్టింగులు నలుగురే



కిషన్‌రెడ్డి, ఒవైసీ, అరవింద్, బండి ఎంపీలుగా ఎన్నిక

రాష్ట్రం నుంచి మహిళలు, యువకులు, అనుభవజ్ఞుల ప్రాతినిధ్యం


6లో..

# డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ వేడుకలు సచివాలయంలోని అన్ని కార్యాలయాల్లో నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఏడాది నిర్వహించే ఉత్సవాలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని పిలవాలనుకుంటున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

త్వరలోనే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.





### తెలంగాణ తల్లి విగ్రహ విశేషాలు

తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన ప్రత్యేకతలను తెలంగాణ తల్లి రూపకల్పనలో జోడించారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా బతుకమ్మ, గద్వాల, పోచంపల్లి చీర, కరీంనగర్ వెండి మెట్టెలు, కోహినూర్ వజ్రం, జాకబ్ వజ్రం, పాలమూరు, మెదక్, అదిలాబాద్ మెట్ట పంటలకు చిహ్నంగా జొన్న కంకెలు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల సంస్కృతికి చిహ్నంగా బంగారు నగలు, భరతమాత ముద్దు బిడ్డగా అందమైన కిరీటం, వడ్డాణం, జరీ అంచుచీర నిండైన కేశ సంపద ఇలా ఎన్నో చారిత్రక, సాంస్కృతిక విశేషాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి మార్పు చేసేందుకు ప్రయత్నించింది. ఇందులో భాగంగా తుది రూపంపై చర్చలు జరుగుతున్నాయని అసెంబ్లీలో నిర్ణయం తీసుకుంటామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని వివరించారు.

# జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
06-06-2023



## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయ కుడు మొహమ్మద్ అబ్బాస్ భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ప్రజల తరఫున మునుగోడు నియోజకవర్గం తరఫున గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మొహమ్మద్ అబ్బాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండు లక్షల మెజార్టీతో గెలవడం పట్ల గట్టుప్పల మండల ప్రజలకు సంతోషకరమన్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని తానై చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలుపులో ముఖ్యపాత్ర పోషించారు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషిచేసిన గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు రాజగోపాల్ రెడ్డి అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి రాధా ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మికంగా తని ఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయా షాపులలో ఎరువులు, విత్తనాలు విక్ర యించిన రసీదు, పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని , రైతులకు విత్తనాలకు సంబంధించిన బిల్లులు అందించాలని సూచించారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో జువ్వగాని కిష్టయ్య (50) వృత్తిరీత్యా గీత కార్మికుడు. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం కల్లు తీయడానికి తాటి చెట్టు పైకి ఎక్కాడు ప్రమాదవ శాత్తు చెట్టు పైనుండి కింద పడి తీవ్ర గాయాల య్యాయి. అతనిని వెంటనే చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తం లించడం జరిగింది. ఆయనకు ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్స్గ్రేషియా మంజూరు చేయ వలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి బోలగాని జయరాములు, రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి పలుసం స్వామి, రెడ్లరేపాక గ్రామ అధ్యక్షుడు జువ్వగాని స్వామి తదితరులు ఎక్సైజ్ అధికారులను కోరారు.

# పార్టీ చరిత్రలో తొలిసారి.. మామ అల్లుళ్ళకు ఝలక్..



బీజేపీ ఎంపి రఘునందన్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ సిట్టింగ్ స్థానం చేజా రడంతో మామా అల్లుళ్ల పొలిటికల్ ప్రభావం ప్రశ్నా ర్థకంగా మారింది. బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న సీటును కోల్పోవడం రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది.కేసీఆర్, హరీశ్ రావు ప్రభావం ఉన్నా ఓటమి చవిచూడటం పార్టీ చరిత్రలోనే ఫస్ట్ టైం. దీంతో పార్టీ కేడర్‌లో నైరాశ్యం నెలకొంది.

### ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నా..

ఈ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఆరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. సిద్దిపేటలో 1,05,514 ఓట్లు, మెదక్‌లో 76,969 ఓట్లు, నర్సాపూర్‌లో 88,410, సంగారెడ్డిలో 83,112, పటాన్‌చెరులో 1,05,387, దుబ్బాకలో 97,879, గజ్వేల్‌లో 111684 ఓట్లు వచ్చాయి. ఒక్క సిద్దిపేట, గజ్వేల్‌లోనే గులాబీ పార్టీకి 2,17,198 ఓట్లు వచ్చాయి. ఏడు నియోజకవర్గాల్లో 14,37,897 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్‌కు 2,48,074 ఓట్ల మెజార్టీ వచ్చింది. లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2,11,628 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఒక్క మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం కాంగ్రెస్ గెలిచింది.



పార్టీ చరిత్రలో తొలిసారి

పార్టీ స్థాపించిన నాటి నుంచి బీఆర్ఎస్‌కు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం కంచుకోట. 2004లో పార్టీ అభ్యర్థిగా ఆలె నరేంద్ర మొదటిసారి పోటీ చేసి విజయం సాధించారు. 2009లో విజయశాం తి పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఆ తర్వా త 2014లో జరిగిన ఎన్నికల్లో పార్టీ అధినేత కేసీ ఆర్ విజయం సాధించగా, అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధించడంతో ఎంపీ పదవికి రాజీనా మా చేశారు. ఉప ఎన్నికల్లో, 2019 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం సాధించారు. ఈ పార్లమెంటు పరిధిలో ఉన్న సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

### రెండు పార్టీలకు షాక్

లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం అనూహ్యంగా బీజేపీ పుంజుకుంది. ఒక్క అసెంబ్లీ స్థానం గెలుచుకోనప్పటికీ ప్రజలంతా కమలానికి పట్టం కట్టారు. రెండోస్థానానికి కాంగ్రెస్ రాగా, కారు మాత్రం మూడో స్థానానికి పరిమితమైంది. డిఫరెంట్ తీర్పులు ఓట ర్లు ఇటు బీఆర్ఎస్‌కు, అటు కాంగ్రెస్‌కు షాక్ ఇ చ్చారు. పార్టీ అధినేత కేసీఆర్, ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీశ్ రావు ప్రత్యేక ఫోకస్ పెట్టినా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోక తప్పలేదు..

## ఎంపీని అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

జహీరాబాద్ ఎంపీగా విజయం సాధించిన సురేష్ షెట్కర్ ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అభినందించారు. ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎంపీపీ గాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఉమ్మడి నిజామా బాద్ జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్లు కిష్టా గౌడ్, సిద్ధ రాములు, నాయకులు మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అంకం రాజు, లింబాద్రి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో ప్రభుత్వం సబ్సిడీపై అందించాలి- ఏఐకేఎంఎస్



టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

ఖరీఫ్ సీజన్లో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వం అందించాలని,జూన్ నెలలోపే రైతులకు రుణమాఫీ చేయాలని రైతాంగానికి సరిపడా విత్తనాలను వెంటనే ఇవ్వాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ యంత్ర పరికరాలను 50% సబ్సిడీ అలాగే దళిత గిరిజన చిన్న సన్నకారు రైతాంగానికి ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసి నూతన రుణాలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అందరికీ అందించాలని బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పకృతి విలయతాండవం వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, పోలేబోయిన పెద్ద లింగయ్య, వడకల భయన్న, పలేర్ల సోమన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముద్దంగుల నరసింహ్మా

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నరసింహ్మా. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి రికార్డు మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్ని తనై చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపులో ముఖ్య పాత్ర పో షించారన్నారు. చామల గెలుపుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాటి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

విత్తనాల కొనుగోళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని బిక్కనూర్ మండల వ్యవసాయ అధికారి రాధా రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్ లో రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన షాప్ నుండి రసీదును కచ్చితంగా తీసుకోవాలని, విత్తనాలకు సంబంధించిన ప్యాకెట్ ను, రసీదు ను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం



పొలంలో విద్యుత్ వైర్లు తెగి విద్యుత్ షాక్ సంభవించడంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు నిమ్మల చిన్న యాదయ్య, నిమ్మల చిన్న పాపయ్యలు రెండు గేదెలు పొలం గట్ల వద్ద మేస్తూ ఉండగా అక స్మాత్తుగా విద్యుత్తులైన్ గేదెలపై పడటంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితులు తమకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసే ఆదుకోవాలని అన్నారు.

## జూన్ లోనే 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

### అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించి, జూన్ మాసంలోనే లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గని పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ఏఐటీయూసీ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూందని, సమస్యల పరిష్కారానికి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు, జరిగి ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచినా నేటికీ యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో స్ట్రక్చర్ సమావేశాలు జరగక, కార్మిక సమస్యలు పెండింగ్లో ఉ న్నాయని, యాజమాన్యం తక్షణమే గుర్తింపు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సింగరేణిలో ఇటీవల గని ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో, కార్మికుల కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో గని ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వలన ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు. బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలే విలువైనందున యాజమాన్యం



ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన రక్షణ, భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయా లన్నారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన దాదాపు 30 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా నిలిపి వేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, కోల్ ఇండియా మాదిరి కార్మికులకు పెర్క్ పై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. గని ప్రమాదంలో మరణించిన కార్మికులకు కోటి రూపాయలు బీమా చెల్లించేందుకు బ్యాంకులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు కోటి రూపాయల బీమా ఇవ్వడానికి అంగీకరించాయని తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథని సుదర్శన్ లు స్థానిక సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు సట్ల కొండయ్య, ప్రేమ్ లాల్, నాగేశ్వరరావు, ఉదారి శ్రీకాంత్, రాంబాబు, చందు, గుమ్మడి సంపత్, భగవాన్ రెడ్డి,జువ్వాజి శ్రీనివాస్, కొండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డి చొరవతో, ఎల్ ఓ సి అందజేత.





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి చొరవతో, బాధితునికి ఎల్ ఓ సి బుధవారం అందించారని, కాంగ్రెస్ పార్టీ మాక్లూర్ మండల అధ్యక్షులు రవిప్రకాష్ తెలిపారు. మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామానికి చెందిన బొర్ర చేగొండం, అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడని, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకున్న పొద్దుటూరి వినయ్ రెడ్డి,స్వయాన నిమ్స్ ఆసుపత్రికివెల్లి,పలకరించి,బాదితుడు బీదవాడు కావడముతో,అతనికి ఎల్ ఓ సి అవ సరమని గ్రహించి,ప్రత్యేక చొరవతో,2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ఈ సందర్భముగా బాధితుని కుమారుడు సాయినాథ్,కుటుంబ సభ్యులు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

TIMES OF VARTHA (06-06-24)f_times of varha main (13-2).qxd 6/6/2024 6:38 AM Page 3





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
06-06-2023



# వ్యవసాయానికి రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం**

**నకిలీ విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత గడ్డిమందు సీజ్.**

**జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అర్వపల్లి పోలీసుల అధ్వర్యంలో తనిఖీలు**

**తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 52 %ఖ+% నకిలీ పత్తి విత్తనాలు, 300 లీటర్ల నిషేధిత గడ్డి మందు స్వాదినం**

**ఇద్దరు నింధితులను అరెస్ట్ చేసిన తిరుమలగిరి పోలీసులు**

**అర్వపల్లి పోలీస్ స్టేషన్ 22 కేజి ల పత్తి విత్తనాలు సీజ్**

**ఒక నిధితుడిని అరెస్ట్ చేసిన అర్వపల్లి పోలీసు**

**రాహుల్ హెగ్డే ఐపి ఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా**




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి పిఎస్, అర్వపల్లి పిఎస్ లలో సెక్షన్ 120 (బి ), 420, 487 ఐపిఎస్ , సెక్షన్.7 ఆఫ్ ఈసీ యాక్ట్ -1955, సెక్షన్19 ఆఫ్ సీడ్స్ యాక్ట్-1966, సెక్షన్.15 (1) ఆఫ్ ఈ.పి యాక్ట్ -1986 ప్రకారముగా కేసులు నమోదు. జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకోసం, గుర్తింపు కోసం లా అండ్ ఆర్డర్ పోలీసు తో పాటుగా టాస్క్ ఫోర్స్ టీమ్ పని చేస్తుంది, వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నాము, గతంలో ఈ రకమైన నేరాలకు పాల్పడ్డ నిందితులపై కూడా దృష్టి పెట్టాం, అలవాటుగా నకిలీ విత్తనాల సరఫరా చేస్తూ నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు అని ఎస్పి గారు హెచ్చరించారు.జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపి ఎస్ గారు. కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట డి.ఎస్.పి రవి, నాగారం సి ఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై లు సత్యనారాయణ, యాకూబ్, సిబ్బంది రెండు కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్ట్, 4 గురు పరారి.తిరుమలగిరి పిఎస్ కేసు : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న నింధితుడిని, ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడినీ తిరుమలగిరి పోలీస్ వారు మంగళవారం రోజున అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు.సుమారు 1,25,000/- లక్షల విలువైన 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు , మూడు లక్షల యాభై వేల రూపాయల ( 3,50,000 ) విలువగల 300 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.తిరుమలగిరి టౌన్ సూర్యాపేట జిల్లాకు చెందిన సంకేపల్లి సోమిరెడ్డి వయస్సు: 53 సం లు మరియు ఈదుల పర్రె తండ, తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన గుగులోత్ ప్రేమ్ కుమర్,వయస్సుబీ 29 సం లు, గల నిందితులు అంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తు ప్రస్తుతం పరారీలో వున్న నాగ మల్లేశ్వర్ రావు గుంటూరు జిల్లా కు చెందిన వ్యక్తి నుండి తిరుమలగిరి కి చెందిన అనంత రెడ్డి అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసి, నింధితులు సోమిరెడ్డి, ఫ్రేమ్ లకు అమ్మగా వారు అట్టి నకిలీ విత్తనాలను అధిక ధరలకు రైతులకు అమ్మడం కోసం ఈ పత్తి విత్తనాలు గ్లయ్పొసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి వుండటంతో పాటు పత్తి దిగుబడి అధికమని, ఎక్కువమార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు పాల్పడగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో తిరుమలగిరి పోలీస్ వారు నిందితుల ఇండ్లలో దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 300 లీటర్ల గడ్డి మందును స్వాదినం చేసుకుని ఇద్దరి నింధితులను అదుపులోకి తీసుకున్నారు.అర్వపల్లి పిఎస్ కేసు :అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోదూరు గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను కల్గి ఉండి విక్రయిస్తున్న నిందితుడిని అర్వపల్లి పోలీస్ వారు మంగళవారం అదుపులోకి సుమారు 66,000 రూ,,లు విలువైన 22 కిలోల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేసి నిందితుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది. ఈ కేసులో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.కోదూర్ గ్రామ పరిది, అర్వపల్లి మండలం, సూర్యాపేట్ జిల్లాకు చెందిన నిందితుడు పేర్ల వెంకన్న, తన అన్న అయిన పేర్ల బుచ్చయ్య (ప్రస్తుతం పరారీలో వున్నాడు) తో కలిసి అదే గ్రామానికి చెందిన కంకరబోయిన ప్రసాద్ అను వ్యక్తి (ప్రస్తుతం పరారీలో వున్నాడు)వద్ద సుమారు 15 రోజుల క్రితం నకిలీ పత్తి విత్తానాలు కొంత మొత్తం లో కొనుగోలు చేసి, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిందితుడు పేర్ల వెంకన్న తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు సిద్దంగా ఉండగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో అర్వపల్లి పోలీస్ వారు దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోని నిందితుడు పేర్ల వెంకన్నను అదుపులోకి తీసుకున్నారు.నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ అన్నదాతను నమ్మించి మోసం చేసి నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని,ఎవరైన నకిలీ విత్త నాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని.ఎవరైన నకిలీ విత్త నాలు విక్ర యిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే 8712686026 వాట్సప్ నంబర్కు సమాచారం అందించాలని, గోప్యంగా వుంచ బడు తాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారు తెలిపారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

# జిల్లా కోర్టు ఆవరణంలో పర్యావరణ దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆధ్వర్యంలో జిల్లా జడ్జి సునీత కుంచాల, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పద్మావతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రకృతిని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని, భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వృధా చేయకుండా సద్వినియోగం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాలుష్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్, మాణిక్ రాజ్, వెంకటేశ్వర్, డీఎల్ఎఫ్సి పర్యవేక్షణ పురుషోత్తం గౌడ్, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ

**ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్ ఉమామహేశ్వర కల్యాణమండపంలో వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బాగ్స్, పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు నర్సరీ నుంచి డిగ్రీ, విద్యార్థులకు వారి స్టాండర్డ్ ప్రకారం పుస్తకాలతో పాటు 130 స్కూల్ బ్యాగ్లను విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాందేవ్ వాడ సంఘం అధ్యక్షుడు లభిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ గెజిటెడ్ ఉపాధ్యాయుడు సింధూర మాణిక్యం గుప్త, గూడెపు సాయిప్రసాద్, మాటూరి లక్ష్మణ్, బచ్చు సాయి కృష్ణ, నంగునూరి నితిన్ కుమార్, కాపర్తి భారత్, ఆర్యవైశ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షణను సైతం బాధ్యతగా తీసుకోవాలని సింగరేణి ఏరియా ఏజిఎం నాగరాజు, కేకే 5 గని మేనేజర్ అల్లాఉద్దీన్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సిఎండి ఆదేశాల మేరకు బుధవారం గని ఆవరణంలో మంకీ ఫుడ్ కోర్ట్ కొరకై సుమారు 200 పండ్ల రకాల చెట్లు నాటారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజిఎం నాగరాజు, గని మేనేజర్ అల్లాఉద్దీన్ లు హాజరై, మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, పక్షులకు, కోతులకు ఆహారం కొరకు అడవిని వదిలి జనావాసాలకు వస్తున్న క్రమంలో వాటి కొరకు గని ఆవరణంలో పండ్ల తోటలు, తాగునీటి కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి రమేష్, అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్, సంక్షేమాధికారి కార్తీక్, పిట్ ఇంజనీర్ నవీన్, పర్యావరణ అధికారి బలరాం, ఏఐటియుసి గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, గని కార్యాలయ సూపరింటెండెంట్ బుచ్చయ్య, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త . మెండోరా

జూన్ (6) ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దూదిగా0 గ్రామంలో ఉపాధి హామీ%ఱ% గ్రామ ప్రజలకు పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని సగానికి తగ్గించేందుకు పూర్తి బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేసినారు ప్లాస్టిక్ కంటే సహజమైన మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఉపయోగిస్తానని ప్లాస్టిక్ పెద్దాలను సగం పైగా తగ్గించడం కోసం మరియు బాగా స్వామ్యాన్ని సమీకరించడానికి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ సీనియర్ సెక్రటరీ భూమారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ కారోబార్ నిక్లేస్ తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి



**డిఆర్డిఏ శ్రీనివాసరావు**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని ఏపీఎంలను డిఆర్డిఏ శ్రీనివాసరావు ఆదేశించారు.ఈరోజు కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ఏపీఎంలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం భారీగా కావలసిన క్లాతు కట్ చేయించుకుని కాజా బటన్లు వేయించుకొని ఎనిమిదో తేదీలోపు సంబంధిత హెడ్మాస్టర్లకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి , డిపిఎం మోహన్ కెనడి, ప్రకాష్ ,ఏపీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# అమెరికా ఈ సి ఎస్ సమావేశంలో జిల్లా వైద్యురాలు

**యావత్ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించిన ఏకైక డాక్టర్ ఉమాదేవి**

**ఘనంగా సత్కరించిన జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అమెరికాలో నిర్వహించిన ఈ సి ఎస్ సమావేశంలో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యురాలు ఉమాదేవి ప్రాతినిధ్యం వహించారు. భారత దేశం తరపున పాల్గొన్న ఏకైక వైద్యురాలుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాదు కి చెందినా డాక్టర్ ఉమాదేవి ప్రాతినిధ్యం వహించడం గమనార్హం. జిజిహెచ్ కు చెందిన డాక్టర్ కోవూరి ఉమాదేవి సీనియర్ రెసిడెంట్ పథాలజీ విభాగం, ఇటీవల యూఎస్ఏ లో షాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియాలో జరిగిన 245వ ఈ సి ఎస్ సమావేశంలో భారత దేశం తరపున పాల్గొని ఒక వినూత్న అంశంపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించి తన పరిశోధనపై రెండు మౌఖిక పత్రాలను సమర్పించారు. ఆమె వీసా దరఖాస్తు, కాన్ఫరెన్స్ రిజిస్ట్రేషన్, ప్రయాణ ఖర్చులు (2 లక్షలు) లను భారత ప్రభుత్వంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ సంస్థ ద్వారా పూర్తిగా నిధులు సమకూర్చారు. ఇంతటి అరుదైన ఘనత సాధించిన డాక్టర్ ఉమాదేవిని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వీవీ రావు, డాక్టర్ ఇమ్రాన్, పథాలజీ విభాగాధిపతి అభినందించి సత్కరించారు. ఆమె భవిష్యత్ లో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# నీట్ లో ప్రతిభ చాటిన జిల్లా వాసి

**ఉపాధ్యాయులైన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధించాను**

**నీట్ ఫలితాల్లో 517 మార్కులు సాధించిన బొబ్బిలి సింధు శ్రీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం



నిజామాబాద్ జిల్లాకు చెందిన బొబ్బిలి సింధు శ్రీ నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటారు. తాజాగా వెలువడిన ఈ ఫలితాల్లో సింధు శ్రీ 517 మార్కులు సాధించారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి శంకర్, స్వప్న వీరి కుమార్తె అయిన సింధు శ్రీ చదువులో మేటి అని నిరూపించుకున్నారు. సింధు శ్రీ తల్లిదండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో నివాసం ఉంటున్నారు. అయితే సింధు శ్రీ ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్లో చదువుకుంది. అనంతరం హైదరాబాదులోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ బైపిసి ఇటీవలే ఉత్తీర్ణత సాధించింది. చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల క్రమశిక్షణ పెంపుదలలో ఎదిగిన సింధు శ్రీ ఏకకాలంలోనే నీట్ లో మెరుగైన ప్రతిభను కనబరచడం విశేషం. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు శంకర్, స్వప్న ప్రోత్సాహం సింధు శ్రీ కి ఎంతో దోహదపడింది. ఇంతటి ఘనత సాధించిన సింధు శ్రీ భవిష్యత్తులో వైద్యురాలుగా సమాజానికి సేవలు అందించాలని తెలిపింది. కష్టపడి చదువుకొని ఈ ఫలితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఇంతటి మెరుగైన ఫలితాలను సాధించేందుకు సహకారం అందించిన తల్లిదండ్రులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

TIMES OF VARTHA (06-06-24)f_times of varha main (13-2).qxd 6/6/2024 6:38 AM Page 4



# వాతావరణ సమతుల్యతను కాపాడడం మనందరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వాతావరణ సమతుల్యతను, జీవావరణ వ్యవస్థలను దెబ్బతినకుండా కాపాడడం మనందరి బాధ్యత అని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం విడుదల చేసిన పర్యావరణ సందేశ కరపత్రాన్ని ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్ ఉద్యోగులకు చదివి, వినిపించి, వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని, దీంతో భూమిని రక్షించుకోవడం, సంరక్షించుకోవడం వంటి తక్షణ అవసరాలను గుర్తు చేసుకున్న వారం అవుతామని తెలిపారు.

ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తమ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, అదేవిధంగా మొక్కలను నాటి, వాటిని పెంపకం చేయడంతో పర్యావరణ సమతుల్యతకు దోహదం చేసిన వారు అవుతాయన్నారు. ఇటీవల కాలంలో ప్రతి కార్యక్రమంలో టిష్యూ పేపర్ వాడకం అధికంగా పెరిగిందని, టిష్యూ పేపర్ తయారికి చెట్లను నరికి, వాటి కలపతో టిష్యూ పేపర్ తయారు చేస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు పరోక్షంగా పర్యవరణ సమతుల్యతకు భంగం వాటిల్లడానికి కారణ మవుతున్నామన్నారు. ఈ సంవత్సరం నేల పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు తట్టుకునే శక్తి నినాదంతో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాలను సౌదీ అరేబియా నిర్వహిస్తుందని తెలిపారు. నేడు ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తారమైనవని, బహుముఖమైనవన్నారు. వాతావరణ మార్పు, అడవుల నిర్మూలన, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటివి మన భూమిని, మన ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

ఈసందర్భంగా జిఎం కార్యాలయ సిబ్బందికి, చుట్టుపక్కల ప్రజలకు పర్యావరణహితమైన సుమారు 200 జ్యూట్ సంచులు పంపిణీ చేసి, అనంతరం జిఎం కార్యాలయ సిబ్బందిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అన్ని విభాగాల హెచ్ఓడి లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పియంపి ఆర్ యం పిలు నిర్వహిస్తున్న కేంద్రల తనిఖీ.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

కల్లెడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో యున్న, వివిధ గ్రామాల పీఎంపీ, ఆర్ యం పి లు నిర్వహిస్తున్న, ప్రథమచికిత్స కేంద్రాలను, జిల్లా ఆరోగ్య శాఖ ఆదేశాలమేరకు, పీఎంపీ ఆర్ ఎంపి ల సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, వారి పోటోస్ లను, ఆరోగ్య విస్తీర్ణ అధికారి తనిఖీ చేశారు. అనంతరం వారి వివరాలను పై అధికారులకు పంపారు.కార్యక్రమములో ఆరోగ్య విస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డి, సిస్టర్లు, ఆశాలు పాల్గొన్నారు.


## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పెద్దపల్లి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఘన విజయం సాధించిన సందర్భంగా ఏరియాలోని కేకే 5 గనిపై బుధవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆధ్వర్యంలో నాయకులు టపాకాయలు పేల్చి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ నాయకుడు మిట్ట సూర్యనారాయణ లు మాట్లాడుతూ, గడ్డం వంశీకృష్ణ గెలుపు, సింగరేణికి మేలిమలుపు అని తెలిపారు. సింగరేణిని ప్రైవేటీకరణ నుండి కాపాడుకోవడానికి, కొత్త గనులను తీసుకురావడానికి పెర్క్స్ పై ఐటీ మాఫీ కావడానికి, కార్మికుల సొంతింటికలను నిజం చేయడానికి గడ్డం వంశికృష్ణ తప్పకుండా కృషి చేస్తారనే నమ్మకం ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడిగా, కాకా వెంకటస్వామి మనవడిగా, వారి అడుగుజాడల్లోనే వంశీకృష్ణ నడుస్తారని తెలిపారు. గడ్డం వంశీకృష్ణను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించిన కార్మిక లోకానికి, ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు అలుగుల రవి, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు కలమండ స్వామి, కృష్ణమోహన్, కొత్త తిరుపతి, పవన్, రమేష్ నాయక్, మురళి, రాజ్ కుమార్, రమేష్, మొండి, సతీష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంట్రెన్స్ టెస్టులు లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్లను నిషేధించండి



### అలాంటి యాజమాన్యాలపై షెట్టరీత్యా చర్యలు తీసుకోవాలి


### ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో విద్యాశాఖ ఏడికి ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు, లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్ చేపట్టుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి జ్వాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ల కోసం వెళ్లిన విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థికి ఆయా సబ్జెక్ట్ మీద ఎంట్రన్ టెస్ట్ నిర్వహించి అందులో నైపుణ్యం ఉన్న విద్యార్థికి మాత్రమే అడ్మిషన్లు ఇవ్వడంతో మిగతా విద్యార్థులు ఆ పాఠశాలలో చదువు కోవడంలో నిరాశ చెందుతున్నారు అన్నారు. నైపుణ్యం లేని విద్యార్థులకు ప్రతిభ చూపని విద్యార్థులకు అడ్మిషన్లు లేవంటూ, ఆ పాఠశాలలో ఒకవేళ అడ్మిషన్ తప్పని సరిగా కావాలంటే కింది తరగతికీ ప్రవేశాలు ఇస్తా మంతు న్నారన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థికి అడ్మిషన్లకు సంబంధించి ఎలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించవద్దని విద్యాశాఖ చెప్పిన విద్యాసంస్థలు వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ పాఠశాలలో యాజమాన్యం ఇష్ట రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే మరికొన్ని పాఠశాలలో అడ్మిషన్లకు వచ్చిన విద్యార్థుల పేర్లుతో ఒక లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహిస్తూ విద్యార్థులని అయో మయానికి గురి చేస్తున్నారని, సీటు వస్తుందో రాదో తెలియదు రాకపోతే వేరే దాంట్లో చూసు కోవాలి రాదో కూడా తెలియదు విద్యా సంవత్సరం అడ్మిషన్లు పూర్తయ్యే వరకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడుతూనే ఉంటు న్నారన్నారు. లాటరీ విధానం వల్ల విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు ఎలాంటి ఉపయోగం లేకపోగా విద్యా వ్యవస్థను దాని విలువలను దిగజార్చేరకంగా లాటరీ అనే పదమే కరెక్ట్ కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మేఘన, జిల్లా ఉపాధ్యక్షురాలు సంజన, నగర అధ్యక్ష, కార్యదర్శులు హర్షిత, రుచిత తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన జింకల గుంపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మండలంలోని గాంధారి వనం సమీపంలో వాగు ప్రాంతంలో బ ం ద ్ ఎ ా ం ్ ం సందర్శకులను,ప్రయాణికులు దప్పిక తీర్చుకోవడానికి వాగు ఒడ్డుకు వచ్చిన జింకల గుంపు కనువిందు చేసింది. సుమారు 30 పైగా జింకలు తమ దప్పిక తీర్చుకోవడానికి వాగు సమీపానికి రావడంతో,వాటిని చూసిన వీక్షకులు సంభ్ర వ ా శ ్ ్ ం ా ్ య ల క ్ ం లోనయ్యారు. 2015లో తెలంగాణ హరితహారంలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర కోట్ల రూపాయల అంచనా తో 137 హెక్టార్ల విస్తీర్ణంలో గాంధారి వనాన్ని ఏర్పాటు చేసి,ఇందులో 40 ఎకరాల స్థలంలో జింకల పార్కు, హెర్బల్ గార్డెన్, నవగ్రహ వనం,రాశి వనం,పిల్లల పార్కు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గాంధారివానంలో ఏర్పాటు చేసిన పలు పార్కులకు కొంత ఇబ్బంది కలిగింది. పర్యాటక కేంద్రంగా గాంధారి వనాన్ని ఏర్పాటు చేసే దిశగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని ఏర్పాట్లు కొన్ని పనులు సైతం నిర్వహించారు. కానీ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలై, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం గాంధారి వనాన్ని మరింత అభివృద్ధి చేసి,పర్యాటక ప్రదేశంగా తీర్చి దిద్ది నట్లయితే గాంధారి వనాన్ని పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది.

## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పై న్యాయవాదుల విజయోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ. మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వ ఏర్పాటు చేయాలని స్వాగతిస్తూ భారతీయ జనతా పార్టీ లీగల్ సల్ న్యాయవాదులు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట టపాకాయలు కాల్చ మిఠాయిలు పంచుకొని విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ దేశ ప్రజలు మూడవ సారి అధికారాన్ని కట్టబెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ భద్రత పట్ల భావంతో పనిచేసే దేశ అభివృద్ధికి కృషిచేసి, ప్రజాస్వాబద్ధంగా ప్రపంచ దేశాల్లో భారతదేశ గొప్పతనాన్ని చాటి, దేశ ఆర్థిక వ్యవస్థను పట్టిష్టపరిచి, విశ్వ గురువుగా భారత్ ను తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నానికి భరత ప్రజలు మద్దతుల పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగల వెంకటేశ్వర్, లీగల్ సెల్ న్యాయవాదులు బండారి కృష్ణానద్, బైటల రవి, బిట్ల రవి, మధుసూదన్ గౌడ్, భిక్షపతి, బాగీచరన్, కేశవ్ రావు, ఆరేటి నారాయణ, మానిక్ రాజ్, మద్దేపల్లి శంకర్, మదన్మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్, అంకిత, న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో పర్యావరణాన్ని పరిరక్షించే విషయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా నెహ్రూ నగర్ 2అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ విజయారాణి పాల్గొని అవగాహన కల్పించారు. రాబోయే వర్షాకాలంలో అంగన్వాడీ కేంద్రాలతో పాటు బెనిఫిషరీస్ ఇంటి దగ్గర ఉన్న ఖాళీ స్థలాలలో కూరగాయలు,ఆకుకూరలు మొదలైన విత్తనాలు నాటడం. అందుకు సంబంధించి ముందుగానే విత్తన బంతులను అంగన్వాడీ కేంద్రంలో సిద్ధం చేయించడం జరిగిందన్నారు. దాన్ని పండి పోయిన ఆకులు,కూరగాయలు,కుళ్లిపోయిన పండ్లు,ఇంట్లో మిగిలిపోయిన వెస్టేజ్ తో మొక్కలకు కావలసిన ఎరువును కంపోస్ట్ ఎరువు ఏ విధంగా మన ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు అనే విషయంపై అవగాహన కల్పించారు. రాబోతున్న వర్షాకాలంలో ప్రతి ఒక్క ఇంట్లో, అంగన్వాడీ కేంద్రాలలో ఇంకుడు గుంతల ద్వారా నీటిని భూమిలోకి ఇంకేల చేయడం వలన భవిష్యత్తులో కలిగే నీటి కొరతను ఏవిధంగా అరికట్టవచ్చుఅనే విషయాన్ని వివరించారు. ప్రస్తుతం వాడుతున్న దానికంటే ప్లాస్టిక్ వాడకాన్ని సగానికి తగ్గించే విధంగా అవగాహన కలిపిస్తూ,వారితో పాటు వారి చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించేలా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమమాలిని,లబ్ధిదారులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## మందుల సామేల్ దెబ్బకు ప్రతిపక్షాల బొబ్బ

### చామల కిరణ్ కుమార్ రెడ్డికి జనం జననిరాజనం పలికిన వేల

### తుంగతుర్తి నియోజకవర్గం లో ఏది గెలిచిన కాంగ్రెస్ గెలుస్తుంది

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డికి జనం జననిరాజనం పలికారు,ఒక తుంగతుర్తి నియోజకవర్గంలోనే 72,000 వేల ఓట్లు మెజారిటీ రావడం కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకున్న విశ్వాసం మరో మారు ప్రజలు చూపించారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అహంకారం మరో మారు తేటతెలనైనది. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి 2,20,000 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని అన్నారు,05 వ తారీఖు నాడు మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారు కూడా అత్యధిక మెజార్టీతో ఇదే జోరు ఉషారు తో గెలవబోతున్నారని ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామేల్ గారు తెలియజేశారు.

## మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండల ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని చామల కిరణ్ కుమార్ రెడ్డికి అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమని అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ప్రకృతి బాగుంటేనే ప్రజలందరూ బాగుంటారు

### డిఆర్డిఏ సిసి గోలి కొమురయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించినట్లయితే, ప్రజలందరూ బాగుంటారని డిఆర్డిఏ సిసి గోలి కొమురయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లందలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు తక్కలపల్లి శోభ, పద్మావతి, స్రవంతి, రమ్య, రమా, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు బేతి మాధవి, భాగ్యలక్ష్మి, సుజాత, భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## సబ్సిడీపై జీలుగా విత్తనాలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

సబ్సిడీ జీలుగా విత్తనాలు నేడు ఇవ్వబడుతుందని మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్ తెలిపారు. మాక్లూర్ సొసైటీతోపాటు మాక్లూర్ మండల పరిధి ముల్లంగి, గోటుముకుల, మాదాపూర్, ధర్మోరా, చికిలి, కొత్తపల్లి, ఉమ్మడి గ్రామ పంచాయతీ లలో, వ్యవసాయశాఖవారు సబ్సిడీపై జిల్గలు విత్తనాలు, నేడు ఉదయం 8-00 గంటలనుండి పంపిణి చేయటం జరుగుబితుందని తెలిపారు. 30 కిలోల జీలుగా విత్తనాల సంచి విలువ 1116 రూపాయలు ఇంటుందని, ఈ సంచి 2.20 ఎకరాకు సరిపో తుందని, పట్టాపాస్ బుక్ జిరాక్స్ తేవాలని ఒకరైతు రెండు పట్టపాస్ బుక్కులు మాత్రమే తేవాలని వ్యవసాయ శాఖవారు తెలియజేశారు.

## మేము పార్టీ అండగా ఉంటాం..

### నీలం మధుకు రేవంత్ రెడ్డి భరోసా



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి( బైండ్ల లక్ష్మణ్ )

మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులను కలుపుకుని నీలం మధు కష్టపడి పని చేసినా తృటిలో సీటును చేజార్చుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఫలితాలు వెలువడిన సంధర్బంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఓటమి పట్ల బెంగ పడాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీలం మధును సముదాయించారు. విజయం దగ్గరికి వచ్చి చేజారిందని అంతమాత్రాన బాధపడాల్సిన పనిలేదన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెమటోడ్చి కష్టపడినా తృటిలో విజయం చేజారిందని తెలిపారు. ఓటమికి సంబంధించిన కారణాలను విశ్లేషణ చేసుకొని సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రజాపాలనలో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని నీలం మధుకు సీఎం సూచించారు. నీలం మధుకు నేనున్నానని, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గతంలో వీరిద్దరూ నిజామాబాద్ జిల్లా కలెక్టర్లు

### తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వరప్రసాద్, రామాంజనేయులు

### శుభాకాంక్షలు తెలిపిన ఐడిజెఎన్, డిజెఎఫ్ రాష్ట్ర కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి






ఒకప్పుడు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేసిన దళిత ముద్దు బిడ్డలు, అంబేద్కర్ వారసులు రామంజనేయులు గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజక వర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 41,151 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. అదేవిధంగా మరో దళిత ముద్దు బిడ్డ, అంబేద్కర్ వారసులు, నిజామాబాద్ మాజీ కలెక్టర్ డి. వరప్రసాద్ తూర్పు గోదావరి జిల్లా రాజోలు నుంచి జనసేన పార్టీ నుంచి పోటీ చేసి 39,011 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దళిత ముద్దు బిడ్డలు కలెక్టర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి చట్టసభలకు వెళు తున్న సందర్భంగా ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్ వర్క్ (ఐడిజెఎన్), దళిత జర్నలిస్ట్ ఫోరం (డిజెఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.

## దశదిన కర్మకు హాజరైన రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల కేంద్రంలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జార్జి అనారోగ్యంతో మరణించారు వారి దశదినకర్మకు హాజరైన గౌరవనీయులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగనంద చార్యులు, ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, రాష్ట్ర నాయకులు గుడిపాటి నరసయ్య, తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్, జాజిరెడ్డిగూడెం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసిర్ గౌడ్, నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలమకంటి సోమన్న గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గండమల లక్ష్మయ్య, కమటం రాజు, పేరబోయిన ఉప్పలయ్య, నాగరాజు, ఆకుల శ్రీనివాస్, వెలుగు రమేష్, గుండ గంటి సురేష్, కుంభం సత్తయ్య, జేరిపోతుల సోమయ్య పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీది పైసా బలం.. మాది ప్రజాబలం..

- సీఎం రేవంత్ రెడ్డి కి.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్..
- నా గురించి నా పార్టీ గురించి మాట్లాడేముందునోరు ఒక్కు రెండు అదుపులో పెట్టుకొని మాట్లాడండి..
- బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి బదిలీ అనడం సిగ్గుచేటు..
- రఘునందన్ రావు జై తెలంగాణ అని నినాదించిన వ్యక్తి
- ఎవరి దయాదాక్షణాల మీద గెలవలేదు
- మాది బిజెపి పార్టీ శ్రేణుల కార్యకర్తల బలం



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల ఎంపీగా గెలవలేదని కేవలం.. మా బీజేపీ శ్రేణుల కష్టం, అహంకారపూరిత కేసీఆర్ కుటుంబానికి, హరీశ్ రావు దుర్మార్గపు క్రియలకు మెదక్ పార్లమెంట్ ప్రజలు ఇచ్చిన తీర్పు వల్లే మెదక్ లో తన గెలుపు సాధ్యమైందని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు.మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ కావడం వల్లే తాను గెలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను రఘునందన్ రావు ఖండించారు. ఇవాళ హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన 'మిస్టర్ రేవంత్ రెడ్డి.. నా గురించి కానీ నా పార్టీ గురించి మాట్లాడే ముందు నోరు ఒళ్లు రెండు దగ్గర పెట్టుకుని మాట్లాడండి. రఘునందన్ రావు జై తెలంగాణ అని నినదించినోడు, పోలీసోలతో కలబడ్డోడ్ని. నీ లాంటి వారికి భయపడే వ్యక్తిని కాదు' అని హెచ్చరించారు.. 2013లో బీఆర్ఎస్ ను వీడిన నాటి నుంచి కేసీఆర్, హరీశ్ రావుతో తాను చేస్తున్న పోరాటం మెదక్ పరిధిలోని ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ, మల్కాజిగిరిలో తన సొంత సిట్టింగ్ ఎంపీ స్థానం గెలిపించలేకపోయిన రేవంత్ రెడ్డి పొంకనాలు కొడుతున్నాడని సెటైర్లు వేశారు. 8 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని మరి ఆ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్ కు బదిలీ అయ్యాయా అని ప్రశ్నించారు.

### తెలంగాణ పౌరుషం నీలో ఉంటే ఆ పని చేయి:

మెదక్ లో సొంత పార్టీని రేవంత్ రెడ్డి గెలిపించుకోలేపోయారని ధ్వజమెత్తారు. హరీశ్ రావు అనే వ్యక్తి తనకు ఒక్క ఓటు వేయించిందే నిజమైతే ఏ గుడికి పిలుస్తావో ఏ బడికి పిలుస్తావో పిలువు, భాగ్యలక్ష్మి అమ్మవారి వద్దకైనా సరే.. నేను వస్తా, మీ స్నేహితుడు హరీశ్ రావును తీసుకుని రా ప్రమాణం చేద్దామని సవాల్ చేశారు. నీలం మధును బకరాను చేసింది రేవంత్ రెడ్డి, హరీశ్ రావు కాదా అని ప్రశ్నించారు. నీలం మధు మెదక్ జిల్లాలో హరీశ్ రావు శిష్యుడు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ పౌరుషం నీలో ఉంటే డీసీపీ రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా జూన్ 30వ తేదీ లోపు కేసీఆర్ ను అరెస్ట్ చేసి నీ తెలంగాణ పౌరుషం చూపించాలని చాలెంజ్ చేశారు. నాకు హరీశ్ రావు సపోర్ట్ చేయడం ఏంటని నిలదీశారు. రేవంత్ రెడ్డికి చేతనైతే భుజంగరావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా హరీశ్ రావునుఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. హరీశ్ రావును కాపాడుతున్నదెవరో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కుంభకోణం జరింగిదని ఆరోపించారు. ఆ శాఖకు హరీశ్ రావు మంత్రిగా పని చేయలేదా? ఫ్లైట్ లో బిజినెస్ క్లాస్ లో హరీశ్ రావుతో ముచ్చట్లు పెట్టుకుంటూ పోయింది మీరు హరీశ్ రావా? లేక నేను హరీశ్ రావా? అని ప్రశ్నించారు. కులం ఒక్కటుందని నోటికొచ్చినట్లు మాట్లాడుతారా అని ఫైర్ అయ్యారు. ఎన్నికల సమయంలో వెంకట్రామిరెడ్డి విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్నా ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేయలేదని మండిపడ్డారు. ఓటుకు నోట్లు పంచుతున్నాడని నేను 150 సార్లు సిద్దిపేట సీపీ, మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు ఫోన్ చేసినాపట్టించుకోలేదన్నారు. ఓటుకు డబ్బులు పంచుతున్న వారిని పట్టుకోలకేపోయిన నీకు అడ్మినిస్ట్రేషన్ తెలుసా అని ఫైర్ అయ్యారు. ఒక్క పోలీసైనా రేవంత్ రెడ్డి మాటల వింటున్నాడా అని నిలదీశారు.

# బిజెపిని రెండోసారి గెలిపించిన ప్రజలు గర్వపడేలా పనిచేస్తాం

- నూటికి నూరు శాతం నిజామాబాదును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తాం
- మతానికి సంబంధించిన ఓట్లు తప్ప వేరే ఓట్లు కాంగ్రెస్ పార్టీకి రాలేదు
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సొంత వ్యాపారాలపై ఉన్న చిత్తశుద్ధి సమాజాభివృద్ధిపై లేదు
- తన నియోజకవర్గంలోనే నివాసం లేని నాయకుడు ప్రజలకు ఏం చేస్తాడు
- పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు అయిన ఇందూరు గడ్డను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేద్దాం
- అభివృద్ధికి సహకరించకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడతాం
- విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ పట్ల, భారత ప్రధాని నరేంద్ర మోడీపై ఉన్న అభిమానంతో పాటు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా బిజెపి నుంచి పోటీ చేసిన తనను రెండవసారి గెలిపించిన ప్రజలు గర్వపడేలా పనిచేస్తామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. 2024 ఎంపీ ఎన్నికల్లో లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన అరవింద్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మతానికి సంబంధించిన ఓట్లు తప్ప వేరే ఓట్లు ఏమీ రాలేదని ఆయన అన్నారు. దానికి భిన్నంగా తమను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ క్షణం నుంచే వారికోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, స్థానిక ఎమ్మెల్యే పరిధిలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని ఆయన సూచించారు. ఆ ప్రాంతం చెరుకు పంటకు ఎంతో ప్రసిద్ధి అని, ఆ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తన సొంత వ్యాపారాలు, మద్యం వ్యాపారంపై ఉన్న చిత్తశుద్ధి సమాజానికి పనిచేద్దామనే చిత్తశుద్ధి ఆయనలో లేదని అన్నారు. గతంలో ఆయన వెయ్యి ఓట్లతో గెలిచి మంత్రి అయ్యాడని, మరోసారి మూడువేల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడని గుర్తు చేశారు. బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉంటూ అక్కడ ఆయన స్థిర నివాసం లేకపోవడం విడ్డూరం అన్నారు. అలాంటి నాయకుడు స్థానిక ప్రజలకు ఏ విధంగా అందుబాటులో ఉంటాడో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండకపోగా ఉన్నతాధికారులను బెదిరింపులకు పాల్పడటం, పెద్దరికం చలాయించడం, ఏదైనా సమస్యపై వెళితే వారిని ఓటు వేశావా అని నిలదీయడం, అహంకార ధోరణితో వ్యవహరించడం వంటి లక్షణాలున్న నాయకుడు అభివృద్ధి ఎలా చేయగలుగుతాడని ప్రశ్నించారు. ఆయనతో ఆ నియోజకవర్గంలో నయా పైసా ఉపయోగం లేని "గుడ్ ఫర్ నథింగ్" అనే సామెతకు సరిపడే నాయకుడని అసహనం వ్యక్తం చేశారు. ఆయన అసహనానికి వయసు మితిమీరిపోవడమే అని తెలిపారు. అయినప్పటికీ వయసుకు గౌరవిస్తున్నామని తెలుపుతూ పరిమితి దాటితే, ప్రజలకు ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ జిల్లాలో గాని రాష్ట్రంలో గాని వాటి ఊసే లేకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరుకు 200 రూపాయల చొప్పున పంపకాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నేటి రోజుల్లో 200 రూపాయలతో ఏమి సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ పెద్ద ఎన్నికల్లో 200 రూపాయలు ఓటర్ కు పంచడం అనేది ఆ పార్టీకే సిగ్గుచేటని తెలిపారు. ఈ పంపకాలకు సంబంధించిన కోట్ల రూపాయలను అక్కడి నుంచి రేవంత్ రెడ్డి పంపగా అందులో నుంచి 70% వరకు ఈ నాయకులే దోచుకుని ఓటర్లకు ఎంతో కొంత ఇచ్చి మమ అనిపించారని ఆరోపించారు. వయస్సు మీరిపోయిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలకు ఏం చేస్తారని మరోసారి ప్రశ్నించారు. తన సొంత ప్రాంతమైన బోధన్ నియోజకవర్గ రైతులకు న్యాయం చేయాలంటే చెరుకు ఫ్యాక్టరీని పునరుద్ధరించి ఆ ప్రాంతంలో చేరుకు పండించే విధంగా ఆలోచిస్తే షుగర్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలతో పాటు ఆ ప్రాంత రైతులు బాగుపడతారని, అంతేకాకుండా చెరుకు పంటతో బోధన్ నియోజక వర్గం కళకళలాడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం సైతం ఎకరానికి సుమారు రెండు లక్షల పైగా గిట్టుబాటు ధరను రైతుల కల్పిస్తుందని తెలిపారు. కేవలం పదవి నీ అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేసుకోవడానికి సరిపెట్టుకోకుండా వయసు మీరిన క్రమంలో రాజకీయాలను విరమించుకొని తప్పుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధిగా ఓర్పు, సహనం లేని పక్షంలో అభివృద్ధి సాధ్యం కాదని గుర్తు చేశారు. దీంతో జిల్లా అభివృద్ధిలో వెనుకకు తోసేస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయని దానికి కారణం వారే అని ఆరోపించారు. కర్మ గారాలపై దృష్టి పెట్టని పక్షంలో రాజకీయాలు మానుకోవాలన్నారు. కానీ పదవిని వాడుకొని వ్యాపారాలు పెంచుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు స్వయంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ కేంద్రంపై పనిచేసే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. 70 ఏళ్ల ఈ వయసులో అది ఆయనతో సాధ్యం కాదనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని వినియోగించాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పాలనలో ఉన్న నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అహంకార ధోరణితో వ్యవహరిస్తున్న ఈ నాయకులు తనను అహంకారి అనడంలో అర్థం లేదన్నారు. తనలో ఏ విధమైన అహంకారం ఉంది అని ప్రశ్నిస్తూ.. అధికారులను బెదిరించానా, వ్యాపారం చేసుకుంటున్నానా, ఇసుక క్వారీలు, మొరం క్వారీలు లాంటివి ఏమైనా దందాలు చేస్తున్నానా అని ప్రశ్నించారు. ఆ కోవలో ఉన్న కవిత లిక్కర్ స్కామ్ లో జైలు పాలు అయిందని, అదే లిక్కర్ దందాలో సుదర్శన్ రెడ్డి ఉన్నారని తెలిపారు. ఆయన హయాంలో జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున నిర్మించిన స్టేడియం ను కూల్చేసి ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ నిర్మించినప్పటికీ క్రీడల కోసం ప్రత్యామ్నాయంగా స్టేడియం నిర్మించకపోవడం బాధాకరమన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలోనే వర్గ పోరు ఆధిపత్యం చెలాయిస్తుందని, ఒకరంటే ఇంకొకరికి పడిరాదనే పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా సంక్షేమం అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేస్తూ కర్మాగారాలపై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా ఎన్నో వనరులు ఉన్న నిజామాబాద్ జిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిచ్పల్లి లోని రామాలయం నుంచి బోధన్ లోని 100 స్తంభాల గుడి వరకు చారిత్రాత్మక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలు ఉన్నాయని వాటి అభివృద్ధి కోసం ముందుకు రావాలన్నారు. 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ఈ 70 ఏళ్ల ప్రాయంలో అభివృద్ధి చేయడం ఎలా సాధ్యమవుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించడంతోపాటు ఎంపీకి లేక ద్వారా తెలియజేయాలని సూచించారు. ఇకపోతే తాజాగా జరిగిన ఎంపి ఎన్నికల్లో జగిత్యాల కు చెందిన జీవన్ రెడ్డిని అనవసరంగా మధ్యపెట్టి పోటీలో దించి ఆయనను అవమానపరచారన్నారు. అదేవిధంగా బాజిరెడ్డి గోవర్ధన్ అనారోగ్యంతో ఉన్న ఆయనను బరిలో దించి ఓటమికి కారకులయ్యారన్నారు. దీని వెనుక టిఆర్ఎస్ నుంచి కవిత కాగా కాంగ్రెస్ పార్టీ నుంచి రేవంత్ రెడ్డి వ్యూహరచనలు అని తెలిపారు. నిజామాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు ఈసారి నూటికి నూరు శాతం నిజామాబాదును స్మార్ట్ సిటీ గా చేసి తీరుతామన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలుపుతూ దీనికి సహకరించని పక్షంలో ప్రభుత్వాన్ని ఎండగట్టడమే కాకుండా రోడ్డుకు ఈడుస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, రాష్ట్ర నాయకుడు పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్ కుమార్, మాస్టర్ శంకర్, ప్రవళిక, రోషన్ లాల్ బోర, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
06-06-2023


## మళ్లీ గెలిచిన సిట్టింగులు నలుగురే



(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నలుగురు సిట్టింగ్ ఎంపీలే తిరిగి ఎన్నికయ్యారు. ఆ నలుగురిలో ముగ్గురూ బీజేపీ నుంచే గెలుపొందారు. బీజేపీ అభ్యర్థులుగా సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, కరీంనగర్ బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్ గెలుపొందారు. హైదరాబాద్ నుంచి ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ ఎం పీగా తిరిగి విజయం సాధించారు. బీఆర్ఎస్‌కు చెందిన రంజిత్‌రెడ్డి, బీబీ పాటిల్ ఆ పార్టీని వదిలి కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లి పోటీచేసినా ఓటమిపాలయ్యారు. మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడెం నగేశ్, సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, మల్లు రవి తిరిగి ఎంపీలు గా ఎన్నికయ్యారు. గతంలో మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎమ్మెల్యేగా పనిచేసిన రఘునందన్‌రావు లోక్‌సభకు ఎన్నికయ్యారు. చట్టసభలకు కొత్తగా ఎన్నికైనవారిలో యువ నేతలు ఉన్నారు. వరంగల్ నుంచి కడియం కావ్య, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ ఈ లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది ఢిల్లీ బాటపట్టారు. రాజకీయ కుటుంబానికి చెందిన రామసహాయం రఘురామిరెడ్డి మొదటిసారిగా చట్టసభకు ఎన్నికయ్యారు.

## గాజా మారణహెూమానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం

### పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహెూమానికి వ్యతిరేకంగా ప్రజలు,ప్రజాస్వామికవాదులు గొంతెత్తాలని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ..ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజల జాతి ఆకాంక్షలను అణచివేస్తూ, పాలస్తీనాపై బాంబు,వైమానిక దాడులు చేస్తూ మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమిత దాడుల్లో పాలస్తీనా వైద్యులు చంపబడ్డారని, హాస్పిటల్స్,పాఠశాలలు, కళాశాలలు,లైబ్రరీలు, విశ్వవిద్యాలయాలు బాంబు దాడులలో ధ్వంసమై శిథిలాలుగా మిగిలాయన్నారు.ఇదిలా ఉండగా ఇజ్రాయిల్ తన దురాక్రమనను యదేచ్ఛగా సమర్ధించుకుంటున్నట్లు ,తమ రక్షణ కొరకే పాలస్తీనా ప్రజల పై దాడులు చేస్తున్నామని ఇజ్రాయిల్ చెప్పడం అంటే ప్రపంచ శాంతిని ప్రత్యక్షంగా ధ్వంసం చేయడమేనని, వీరి అసలు లక్ష్యం పాలస్తీనా ప్రజలను నిర్మూలించడమే అని స్పష్టం చేశారు. గాజాలో ఇప్పటివరకు దాదాపు ముప్పై అయిదు వేల మంది,ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ లో ఇజ్రాయిల్ సాయుధ బలగాలచే వందలాది మంది పాలస్తీనియన్లు చంపబడ్డారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఆధునిక చరిత్రలో ఇది అతి పెద్ద మారణహెూమమని, ఇది నేటికీ కొనసాగడం అత్యంత విషాదకరం అన్నారు.ఈ మారణహెూమం ద్వారా అమెరికా కంపెనీలు ఆయుధాలు సరఫరా చేసి ఆర్థికంగా లాభపడుతున్నాయన్నారు.గాజాలో మరణించిన ప్రజలకు సామూహిక ఖననాలు జరుగుతున్నాయనీ ఎప్పుడు, ఎక్కడ ఎలా ఉపద్రవం ముంచుకొస్తుందో, ఇంకా ఎన్ని వేల మంది మరణిస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఈ మారనహెూమానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన భారత ప్రభుత్వం సరైన విధానాన్ని అవలంబించడం లేదని,ఇజ్రాయిల్ దురాక్రమణకు మద్దతిస్తుందని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గాజా ప్రజలు చేస్తున్న జాతి పోరాటానికి మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్,జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,జిల్లా నాయకులు షేక్ రహీం,వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దంచికొట్టిన వాన

హైదరాబాద్ :నైరుతి రుతుపవనాలు మరింత క్రియాశీలకంగా మారాయి. రా ష్ట్రంలో బుధవారం నాడు తెలికపాటినుంచి పలు చోట్ల భారీ వర్షం కురిసింది.గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో సాయంత్రం వాన దంచి కొట్టిం ది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లాలో కుండపోతగా వర్షం కురిసింది. యా దాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి పరసరప్రాంతాలలో కొద్దిసేపు వడగండ్ల వాన కురిసింది. సా యంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా గ్రేటర్‌పై మే ఘాలు కమ్ముకున్నాయి. ఉరుమలు మెరుపులతో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. నాం పల్లి, బషీర్‌భాగ్, పంజాగుట్ట, మేడ్చెల్, గచ్చిబౌ లి, మియాపూర్, తదితర ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. సాయంత్రం కురిసిన వర్షంతో పలు మార్గాల్లో రోడ్లు జలమయం కావటంతో ట్రాఫిక్ స్తంబించింది. మైండ్‌స్పేస్ సర్కిల్ నుంచి బయోడైవర్శిటి మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలోని పలు చోట్ల మ్యాన్‌హెూల్స్ పొంగిపోర్లాయి.దక్షిణ కోస్తాంధ్ర ప్రదేశ్ ,ఉత్తర తమిళనాడు తీరం వద్ద పశ్చిమ మధ్య పరిసర నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం ఉదయం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసరప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మి నుండి 4.5 కిమి ఎత్తులో కేంద్రీకృతమైవుంది. తెలంగాణ రాష్ట్రంలో రాగల రెండు రోజులు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు గంటకు 40కి.మి వేంగంతో వీచే ఈదురుగాలులతో కడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో అదిలాబాద్, ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ వనపర్తి, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

నాంపల్లిలో 85.5మి.మి వర్షం : రాష్ట్రంలో బుధవారం నాడు అత్యధికంగా హైదరాబాద్ పరిధిలోని నాంపల్లిలో 85.5 మి.మి వర్షం కురిసింది. బండ్లగూడలో 81.8, చార్మినార్‌లో 80.3, కూకట్‌పల్లిలో 76.3, ఖైరతాబాద్‌లో 74.5 మి.మి వర్షం కురిసింది.

# 9న మోడీ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : బిజెపి సారథ్యపు ఎన్‌డిఎ బుధవారం జరిపిన సమావేశంలో కూటమి నాయకుడిగా మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీనితో తిరిగి ఆయన ప్రధాని అయ్యేందుకు మార్గం సుగమం అయింది. తమ కూట మి నేతగా మోడీపై అచంచల విశ్వాసాన్ని ప్రకటిస్తున్నట్లు ఈ నేపథ్యంలో ఓ ఏకగ్రీవ తీర్మానం వెలువరించారు. తమ రాబోయే ప్రభుత్వం పేదలు, మహిళలు, యువజనులు, రైతులు, సమాజంలోని అణగారిన వర్గాల అ భ్యున్నతికి కట్టుబడి ఉంటుంది. ఈ దిశలోనే పనిచేస్తుందని ఈ తీర్మానం లో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఎకు ఇతర పక్షాలతో పో లి స్తే ఎక్కువ సీట్లు వచ్చిన నేపథ్యంలో , ఫలితాల మరుసటి రోజు ఇక్కడి మోడీ నివాసంలో ఎన్‌డిఎ కీలక సమావేశం జరిగింది. బిజెపికి ఈసారి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సరైన బలం లేకపోవడంతో మిత్రపక్షాల సహకారంతో ప్రభుత్వ స్థాపనకు రంగం సిద్ధం అయింది. బుధవా రం జరిగిన ఎన్‌డిఎ భేటీకి తెలుగుదేశం పార్టీ నేత ఎన్ చంద్రబాబు నా యుడు, బీహార్ సిఎం, జెడియూ నేత నితీష్ కుమార్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, ఎల్‌జెపి (ఆర్) నేత చిరాగ్ పాశ్వాన్, ఎన్‌సిపి చీలిక వర్గం తరఫున ప్రఫుల్ పటేల్ , కుమారస్వామి ఇతరులు హాజరయ్యారు. సమావేశంలో బిజెపి నేతలు అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు మోడీ రాష్ట్రపతిని కలిసి తమ ప్రభుత్వ రాజీనామా పత్రాన్ని అందచేశారు. దీనిని రాష్ట్రపతి ఆమోదించడం, ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని కోరడంతో ఆ తరువాత రంగం ఎన్‌డిఎ సమావేశం దిశగా మారింది. 1962 తరువాత వరుసగా మూడోసారి ప్రధాని కానున్న వ్యక్తి మోడీనే. ఇంతకు ముందు ఈ ఘనత వహించిన వ్యక్తి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూనే. ఇప్పుడు మరోమారు ఎన్‌డిఎ ప్రభుత్వంపై గురుతర బాధ్యత ఉందని, దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందింపచేయడం, సంస్కృతిక వైభవ వారసత్వాన్ని నిలబెడుతూనే దేశ సర్వతోముఖాభివృద్ధి పయనాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవడం కీలకమని , వీటికి కట్టుబడి ఉంటామని తీర్మానంలో తెలిపారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఎ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆయన పట్ల అపార విశ్వాసంతో సంఘటితం గా సాగిందని , ఇందులో గెలిచిందని, ఇది అందరికి గర్వకారణం అని తీర్మానంలో పేర్కొన్నారు. మోడీ నాయకత్వ దక్షతను కొనియాడారు. తామంతా కలిసి తిరిగి మోడీని తమ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల ఎన్‌డిఎ హయాంలో దేశం ప్రతి రంగంలో ప్రగతి సాధించిందని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించారని పేర్కొన్నారు. మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ సర్కారు అనుసరించిన ఆచరించిన ప్రజా అనుకూల విధానాలు సత్ఫలితాలను ఇచ్చాయని తీర్మానంలో వెల్లడించారు. మోడీ తలపెట్టిన వికసిత్ భారత్ మహాలక్ష్యం సాధనలో తామూ భాగస్వాములమయ్యామని ఈ తీర్మానంలో ఎన్‌డిఎలో ఉన్న బిజెపియేతర పార్టీలు తెలిపాయి. తీర్మానానికి ముందు జరిగిన చర్చల దశలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ , ప్రభుత్వ ఏర్పాటు వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఎన్‌డిఎ ప్రభుత్వ స్థాపనకు తమను ఆహ్వానించాలని కోరుతూ ఒకటి రెండు రోజుల్లో ఎన్‌డిఎకు చెందిన ముగ్గురు ప్రముఖ నేతల బృందం రాష్ట్రపతిని కలుస్తుంది. ఈ బృందంలో చంద్రబాబునాయుడు, నితీష్‌కుమార్ కూడా ఉంటారు.

### చంద్రబాబు, నితీష్ నుంచి లిఖితపూర్వక మద్దతు లేఖలు

### ఈ నెల 9వ తేదీ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం ?

ఈసారి ఎన్నికలలో 293 లోక్‌సభ స్థానాల సంఖ్యాబలాన్ని పొందిన ఎన్‌డిఎ ప్రభుత్వ స్థాపనకు అవసరం అయిన 272 బలనిర్థారణ సంబంధిత మెజార్టీ మార్క్‌ను దాటింది. ఈ క్రమంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం మోడీ నాయకత్వంలో శనివారం ప్రమాణం చేస్తుందని పలువర్గాల ద్వారా స్పష్టం అయింది. తమ పార్టీల నుంచి మోడీ ప్రభుత్వానికి పూర్తి సహకారం మద్దతు ఉంటుందని తెలిపే లేఖలను టిడిపి నేత చంద్రబాబు నాయుడు, జెడియూ నేత నితీష్‌కుమార్ అధికారికంగా అందించినట్లు వెల్లడైంది.

### సమయం లేదు తొందరపడండి మిత్రమా

### ప్రభుత్వ ఏర్పాటుపై మోడీకి నితీష్ హెచ్చరిక

బుధవారం జరిగిన ఎన్‌డిఎ సమావేశం దశలో మోడీని జెడియూ నేత నితీష్ కుమార్ త్వరితగతిన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చెప్పారు. జల్దీకిజియో అన్నారు. యాక్ట్ ఫాస్ట్ అని మందలించారు. ఇదే విషయాన్ని చంద్రబాబు నాయుడు కూడా సూచించారని వెల్లడైంది. మెజార్టీ సంతరించుకున్నామని ఇక ప్రభుత్వ కూర్పు విషయంలో వెంటనే చర్యలు చేపట్టాల్సిందే అని పేర్కొన్నారు.

### అతి పెద్ద పార్టీగా బిజెపి

ఈసారి ఎన్నికలలో బిజెపి 240 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీ అయింది. తరువాతి స్థానంలో కాంగ్రెస్ 99 సీట్లు తెచ్చుకుంది. ఎన్‌డిఎకు 293 స్థానాలు రాగా ఇండియా కూటమికి 233 వచ్చాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరం అయిన మ్యాజిక్ ఫిగర్ 272. దీనిని ఎన్‌డిఎ దాటేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్‌డిఎకు అన్ని దారులు సుగమం అయ్యాయి.

# చంద్రోదయ థర్డ్ ఫ్రంట్ రాజకీయాలు తెరపైకి రానున్నాయా?

(మొదటి పేజీ తరువాయి)..



రాజ్యాంగ సంస్థల కదం బహస్తాలలో నలిగిన వారందరూ ఏకమై 1989లో దేశ రాజకీయాలలో వెలుగు చూసిన రాజకీయాలు మరో మారు తెరపైకి రానున్నాయా అని రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి 161 ఎంపీ స్థానాలు గెలిపించటంతో అప్పట్లో సింగల్ లార్జెస్ట్ రాజకీయ పార్టీగా బిజెపి అవతరించింది. అప్పట్లో దేశ ప్రధాని ఆ పార్టీ నాయకుడిగా ఎన్నికైన అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వం ఏర్పాటు చేయమని పిలుపు ఇచ్చింది. అదేవిధంగా పార్లమెంట్ ఫ్లోర్ ఆఫ్ హౌస్ లో బలనిరూపణ చేసుకోవాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజ్పేయి ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. 13 రోజులలో పార్లమెంట్ ఫ్లోర్ ఆఫ్ ద హౌస్ లో బలనిరూపణలో విఫలం కావడంతో వాజ్ పాయ్ ప్రభుత్వం పడిపోయిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల అనంతరం దేశ రాజకీయాల లో చోటుచేసుకుంటున్న విషమ పరిస్థితులను ఒకసారి నెంబర్ వేసుకుంటే, అంతర్గత విరుధులు, పైపైకి కూటమిలో భాగస్వాములైన రాజకీయ దురంధరులు భారత నూతన పార్లమెంట్లో హౌస్ ఆఫ్ ఫ్లోర్ లో నిర్వహించే బల నిరూపణలో విజయం సాధిస్తారా లేక వాజ్ పాయి ప్రభుత్వానికి ఎదురైన పరిస్థితులు పునరావృతం అవుతాయి వేచి చూడాల్సిందే. ఒకవేళ ఫ్లోర్ ఆఫ్ హౌస్‌లో బిజెపి ప్రభుత్వం చేపట్టబోయే బలపరీక్షల నెగితే గత దశాబ్ద కాలంగా ఏకపక్ష నరేంద్ర మోడీ తీసుకునే రాజకీయాల నుండి ఫెడరల్ ఎన్డీఏ కూటమి తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలు చోటు చేసుకుంటాయా..విభేదాల కుంపటినుండి వెలువడే అసమ్మతిపొగ లాగా కుప్పకూలనున్నదా దేశ ప్రజలు వేచి చూడాల్సిందే.

వ్యవసాయ కుటుంబం నుండి జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పే కన్వీనర్ గా ఎదిగిన చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా నారావారిపల్లి అనే చిరు గ్రామంలో 20 ఏప్రిల్ 1950లో సామాన్య మధ్యతరగతి కుటుంబంలో చంద్రబాబు నాయుడు జన్మించారు. తన విద్యాభ్యాసం కోసం తన గ్రామంలో పాఠశాల లేకపోవడంతో శేషాపురం, చంద్రగిరిలో 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి అనంతరం వెంకటేశ్వర విద్యాలయంలో డిగ్రీ, ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పుచ్చుకున్నారు. తొలుత ఉద్యోగంపై ఆసక్తి ఉన్నప్పటికీ పరిస్థితిలో అనుకూలించకపోవడంతో ప్రజాసేవ తోనే రాజకీయాలు సరైన మార్గమని ఆలోచించుకొని యువజన కాంగ్రెస్ లో చురుకైన పాత్ర నిర్వహించారు. 1975లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమికుల య్యారు. సంజయ్ గాంధీకి సన్నిహితంగా ఉంటూ 1978లో చంద్రగిరి శాసనసభ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. టంగుటూరి అంజయ్య మంత్రివర్గంలో సాంకేతిక విద్య, సినిమా ఆటోగ్రఫీ, సాంకేతిక విద్య చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. రాష్ట్రంలో టిడిపి స్థాపన అనంతరం ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసే సమయంలో తన మూడో కుమార్తె నందమూరి భువనేశ్వరితో వివాహం జరిగింది.

1995లో టిడిపి పార్టీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు పనిచేస్తూ సమర్థవంతుడు రాజకీయ చంద్రుడు అన్న పేరును సంపాదించుకున్నారు. అతని హాయంలోనే చేపట్టిన సంస్కరణలను దేశంలోని పలు రాష్ట్రాలు ఆదర్శప్రాయంగా తీసుకున్నాయి 2020 లో దేశ భవిష్యత్తు అవసరాలు అన్న సదస్సు నిర్వహించి 20 20 విజన్ ప్రణాళికను రూపొందించారు. జాతీయ రాజకీయాలలో తన రాజకీయ చరిత్రను ప్రదర్శిస్తూ దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలను ఏకం చేశారు. దేశ ప్రధాన మంత్రుల ఎంపికలలో ఆయన కింగ్ మేకర్ గా మారారు.

కాంగ్రెస్ భారతీయ జనతా పార్టీ ఏతర రాజకీయ పార్టీలతో తృతీయ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలికారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ వెలుపల నుండి థర్డ్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే విధంగా మార్గం సుగమం చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ప్రధానమంత్రిగా ఐకే గుజరాల్ ఎంపికలో ప్రధాన పాత్ర వహించగా అప్పట్లో జాతీయ కైనర్గా నియమితులయ్యారు. అప్పట్లో రెండుసార్లు దేశ ప్రధాని కావాలని థర్డ్ ఫ్రంట్ పార్టీలో ప్రతిపాదించిన అప్పట్లో సున్నితంగా తిరస్కరించి మండల పొందారు.

భారత రాష్ట్రపతిగా దళిత వర్గానికి చెందిన నారాయణ ఎంపిక తో పాటు ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ తో పాటు ఉపరాష్ట్రపతి కృష్ణ కాంత్ ను ఎంపిక చేయటంలో చంద్రబాబు చేసిన కృషిని అప్పట్లో ప్రముఖ రాజకీయ పార్టీలు నేతలు కూడా మెచ్చుకున్న విషయం తెలిసిందే.

ప్రస్తుతం దేశ రాజకీయాలలో నెలకొని ఉన్న క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాలుగా రాజ్యాంగ సంస్థలను కుట్లు పెట్టుకొని నిర్వహించిన ఆపరేషన్ లోటస్, ప్రస్తుతం ఇండియా కూటమి అనుసరిస్తున్న ఆపరేషన్ పంజా, చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, నవీన్ పట్నాయక్ ల తో పాటు వివిధ రాజకీయ పార్టీలు ఎదుర్కొన్న అవమానాలు, చోటు చేసుకున్న విపత్కర పరిస్థితులను మర్చిపోయి ఏర్పడబోయే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మనుగడు సాధిస్తాయా... లేక ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ లో బలనిరూపణ సమయం నాటికి థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేసి బిజెపి, కాంగ్రెస్ ఏతర ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు, అతని పాత సహచరులు అడుగులు వేస్తారా వేచి చూడాల్సిందే.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066